


"ముసలివాడివా, ముతకవాడివా? మళ్ళీ పెళ్లిచేసుకో, చలపతీ," అన్నాడు అన్నగారు.

"ఇంకేం పెళ్ళిలేరా? ఇరవై ఏళ్లు పొరపు లేకుండా ఒక పెళ్ళాంతో కాపరంచేశా అందరూ బతికుంటే ఆరుగురుపిల్లల తండ్రిని, ఇవాళో రేపో కాంతంభార్య కాపరానికి రానుంది. ఇంకా ఆడదిక్కుండదన్న బెంగ లేదు చిన్నముండ, లలితకు సవితితల్లి నంటగట్టటానికి, నేను నలభయ్యోయేట పల్లకీలో ఊరేక్కపోతే ఏం?" అన్నాడు చలపతి

**శ్రీ కొడవటిగంటి కుటుంబరావు**

"రేపు కాంతానికి ఉద్యోగం కావచ్చు, ఊరూరూ తిరగొచ్చు వాళ్ళతోబాటు నువ్వూ, పిల్లా తిరుగుతూఉంటారుట్రా? కాంతాన్నీ పెళ్ళాన్నీ వాడి దారెయ్యి, చెబుతా. కొత్తజోడు, వాళ్ళమానాన వాళ్ల నుండనీ," అన్నాడు అన్నగారు.

చలపతి నవ్వాడు.

"కాంతం పెళ్ళాం ముచ్చటగురించి అంత ఆలోచనగలవాడివి, నే చేసుకో బోయ్యే పిల్లముచ్చటగురించి ఆలోచించావూ?" అన్నాడు చలపతి

"చిన్నపిల్లను చేసుకోమంటున్నానా?,

అన్నగారు అటూ ఇటూ చూసి గొంతు తగ్గించి, "సూర్యనారాయణ చెల్లెలుంది. చూశావూ? ఏనాడో బియ్యే పాసయింది. ఇంతవరకు పెళ్ళిపెటాకులూ లేదు. వయసు ఇరవైఏడో, ఇరవై ఎనిమిదో ఉంటుంది. నువ్వు చేసుకుంటే అవునని ఉన్నది సూర్యనారాయణకు. బాగా చదువుకున్నదీ, బుద్ధిమంతురాలూనూ. నిక్షేపంగా చేసుకో—సంవత్సరసూతకం వెళ్ళకముందే."

చలపతి అన్నగారి మాటలు చాలా శ్రద్ధగా విని కూడా తల అడ్డంగా తిప్పాడు.

"ఏమైనా లలితకి సవతితల్లిని అంటగట్టను. అది జరిగేపని కాదు," అన్నాడాయన—

## 2

కాంతంపెళ్ళాం కామాక్షి కాపరాని కొచ్చింది. ఇంట్లో అడుగుపెట్టిన క్షణం నుంచీ కామాక్షి, ఇంటికి తానే పెత్తందారైనట్టుగా ప్రవర్తించసాగింది. గర్భాదానపు గదిలోనే కాంతం భార్యదగ్గర విధేయతా ప్రమాణం చేసేశాడు. చాలా ప్రేమకథలు చదివి ఉన్నవాడు కావటం చేత కాంతం, ఆగర్భమైన ప్రణయాజీవితానికీ, మొగుడు పెళ్ళాంమీద అధికారం చలాయించటానికీ తూగదని నిర్ణయించుకున్నాడు. ఆ మాటని మొగుడు పెళ్లాలు సమానభాగాలలో ఉండటంలో కూడా కాంతానికి శృంగారం కనిపించలేదు. మొగుడు పెళ్లాంపాదదాసుడుగా ఉండటంలోనే భావకవి శృంగారం యావత్తూ ఇమిడి ఉన్నదని కాంతం ఏనాడో గ్రహించాడు. ఈ శృంగారాన్ని అతను కవిత్వం కూడా రాశాడు.

కాంతం కొత్త కాపరం కవిత్వంగాని, శృంగారంగాని ఏమున్నావుంటే అదంతా కాంతమే సప్లయిచేశాడనాలి కామాక్షిలో కవిత్వంగాని, శృంగారంగాని ఏమీ లేవు. సాధ్యమైనంత కొద్దికాలంలో ఆ అమ్మాయి (వయస్సు పదిహేను) కాంతం పొడుగూ వెడల్పూ, లావూ, బరువూ అంచనాకట్టేసి అతని దౌర్బల్యాలన్నీ తెలుసుకుని వాటిని స్వార్థానికి ఎట్లా ఉపయోగించాలో ఆలోచించి పెట్టింది.

కాంతానికి ఉద్యోగం ఎట్లాగో దొరికింది. నెలకు నూటపాతిక తెస్తున్నాడు. భార్య రాకపూర్వం రెండునెల్ల జీతం యథేచ్ఛగా ఖర్చుపెట్టేశాడు. ఇక ముందు ఆ జీతంలోనుంచి కనీసం వందరూపాయలు తనకింద ఖర్చయేటందుకు ఉపాయం ఆలోచించింది.

"కాకపోయినా మీరు డబ్బు మరీ తగలేస్తారు. రెండు నెల్లు రెండొందల యాభై వచ్చాయి గదా, ఏమైనట్టు?" అన్నది కామాక్షి.

"ఏదో ఖర్చయిపోయింది. స్నేహితులతో కాఫీ హోటళ్ళకూ, సినిమాలకూ వెళ్ళాను. బట్టలు కుట్టించుకున్నాను. లలితకి పరికిణీలూ, జాకెట్లూ కుట్టించాను. ఎట్లా అయిపోయిందో అయిపోయింది." అన్నాడు కాంతం తప్పుచేసినవాడల్లే.

"ఇంకా నయం! ఇట్లా అయితే కొంప గుల్లే!... ఏదీ? నెలకు నూటపాతికా? అంగులో పదిహేను రూపాయలు, పాపం, మీఖర్చుకింద ఉంచుకోండి మిగిలిన నూటపదీ—"

"నా ఖర్చుకింద పదిహేనేనా?" అన్నాడు కాంతం, తనని భార్య దోచేస్తున్నట్టు.

"రోజుకు అర్ధరూపాయికంటె ఎందుకమ్మా? ఏంఖర్చుందీ? కాఫీ హోటలు లేగా, ఇంటినుంచి టిఫిన్ పట్టుకుపోతే అదీ అక్కర్లేదూ!

"నా సొంతఖర్చు కనీసం పాతిక వుంటుంది. ఉంటుందేమిటి? ఇప్పుడుంటున్నది."

"ఎందుకుంటున్నదీ? ఊళ్ళో అష్టమైనవాళ్లనీ మేపితే సినిమాలకు తీసుకుపోతే, ఉండక ఏంచేస్తుందీ?... నేనేం డబ్బు తినెయ్యనులెండి. నెలకు నూరు మిగిల్చినా ఏడాదికి—అబ్బో! పన్నెండువందలు మిగులుతుంది. ఎంతలేసి వస్తువులు కొనుక్కున్నా కొనుక్కోవచ్చు, అన్నది కామాక్షి.

"నీకు ఏడాదికో నగ చేయించొచ్చు" అన్నాడు కాంతం. ఈపాటి తన భార్యకు తట్టలేదనుకునీ, ఆమెను సంతోషపెడదామనుకునీమా.

"నా నగల కేమిటి ముష్టివి? నెలకో గాజులజత కొనొచ్చు. లేదూ, నెలకో పట్టుచీర కొనొచ్చు, ఏడాదిమీద రవ్వల దుద్దులు కొనొచ్చు, తెలుసా?"

ఏడాది కొక రవ్వల దుద్దుల జత కొనిపెట్టే తాహతు తన కున్నదని తెలుసుకుని కాంతం చాలా సంతోషించాడు.

ఇంటి ఖర్చుకింద తండ్రికి సహాయపడవలసిన భారం తనమీద ఉంటుందనీ, తండ్రికూడా తనలాగే ఉద్యోగంమీద ఆధారపడ్డ మనిషి అనీ కాంతానికి తట్టలేదు. కామాక్షికి తట్టిందిగాని, ఎందుచేతో ఆ ప్రశంస ఎత్తలేదు.

## 3

కామాక్షి వచ్చినతరవాత ఇంటిల్లిపాదికీ తిండి అలవాట్లు మారిపోయాయి. సుష్టుగా తినటంగురించి ఆపిల్లకేవో కొన్ని భ్రమలున్నాయి. రోజూ - ఒక్కొక్కసారి రెండుపూట్లా - బంగాళాదుంపల వేపుడు చేసేది. ప్రతికూరా వేయించేది. పొట్లకాయలూ, బీరకాయలూ, సొరకాయలూ, ఆకుకూరలూ విస్తట్లోకి రాని చ్చేది కాదు. ఎంతసేపూ వంకాయలూ, బంగాళాదుంపలూ, చామదుంపలూ చేసేది. కందిపప్పు చేసేది కాదు. ఎంతసేపూ పెసరపప్పూ, పెసరపప్పు పచ్చడీ చేసేది.

ఒకరోజు మామగారు దోసకాయపప్పు చెయ్యమంటే పెసరపప్పులో వేసి చేసింది.

చలపతీ, లలితా, ఆఖరుకు కాంతం కూడా తమకు తినాలని ఉన్నవస్తువులు చెప్పి చేయించుకొనటానికి ప్రయత్నించి సాగించుకోలేకపోయినారు. ఈ విషయంలో కామాక్షి, తనదే నోరయినట్టు, "అవి నాకు సయించవు..అదంటే నాకు భలేన డోకు..అటువంటివి అలగావాళ్లు తింటారు ... అవి చెయ్యటం నాకసలు చాతేకాదు .. అది ఉడికేవాసన కొడితే నేనా ఇంట్లోనే ఉండలేను" ఈ ధోరణిలో ప్రతిదానికి అభ్యంతరాలు చెప్పేది.

ఇటువంటి విషయాలలో తగాదాపడటం ఎన్నడూ అలవాటే లేని చలపతి కోడలి వైఖరి చూసి నివ్వెరపోయాడేగాని ఇంకేమీ చెయ్యలేకపోయినాడు.

కాంతంమటుకు కాంతం తన భార్య ప్రవర్తన ఏమాత్రమూ విడ్డూరంగా లేనట్టు నటించటానికి ప్రయత్నించేవాడు.

వంటవిషయంలోకన్న డబ్బువిషయంలో అతను చాలాఇరుకున పడసాగాడు. జీతమంతా పెళ్ళాం పుచ్చుకుంటుంది. రోజుకు అర్ధరూపాయిస్తుంది. సాయంత్రం ఇంటికి రాగానే లెక్క అడుగుతుంది. అర్ధరూపాయిలో పావలా పైన ఎంత మిగిలినా సంతోషిస్తుంది. అర్ధరూపాయీ ఇంటికి తెచ్చినరోజున మొగుడి ప్రజ్ఞను ముద్దుకూడా బహూకరిస్తుంది

"కానీ ఖర్చుకాకుండా ఎట్లా గడిచిందండీ పాపం, హోటలు కెళ్లలా?" అంటుంది భార్యారత్నం ఎంతో ఆపేక్షగా.

"వెళ్ళకేం? బిల్లు స్నేహితుడెవరో ఇచ్చాడు" అంటాడు కాంతం ఆటే ఉత్సాహం లేకుండా ఎందుకంటే రేపు ఆ స్నేహితుడికే తను కాఫీహోటల్లో పెట్టించి

క
ఎ
తే

డబ్బు
పౌడర్లూ
బట్టలో,
"మరీ ఖరీదై
టాని కుండదు
రంగువి కొనుక్కో
వచ్చు," అనేద
కాంతానికి
రగులుతున్నది
అసంతృప్తి అన్న
స్ఫురించలేదు.

ఒకరోజు చలపతి కొ... క
రూపాయలుంటే ఇస్తావుట్రా ?" అని అడి
గాడు. కాంతంబిక్క మొహం చూసి,"
"మళ్లీ జీతం రాగానే ఇస్తాలే," అన్నాడు.

"లేవు, నాన్నా," అన్నాడు కాంతం.

"జీతమంతా ఖర్చు చేస్తున్నావా ?"

"అశ్రద్ధఅయిపోతున్నది. మిగల్చాలి," అన్నాడు కాంతం.

ఆరోజు కాంతానికి తాను దరిద్రుడన్న భావం కలిగింది. అదివరకు తాను ఏమేం ఖర్చులు చేసేవాడో తెలీదు గాని ఇప్పుడు తాను ఏఖర్చు చేద్దామనుకున్నా జేబులో డబ్బుండదు. అనేకసార్లు కిళ్లీకి డబ్బులు లేకపోవటం జరిగింది.

ఈ దారిద్ర్యంమూలంగా కాంతం సాటి ఉద్యోగులతోనూ, స్నేహితులతోనూ సరిగా సంచరించలేకపోవటం కూడా పరిణమించింది.

తన మానసిక దుస్థితికి పెళ్ళామే కారణమన్న ఆలోచన ఎప్పటికైనా కాంతానికి కలగకపోలేదు. అది కలిగిన రోజున కాంతం చాలా నొచ్చుకున్నాడు. అటువంటి ఆలోచన తనకు కలగటమే తనలో కుళ్లు ప్రవేశించటానికి నిదర్శన మనుకున్నాడు.

"కాము ఏం చేస్తున్నది? డబ్బు వృధా కాకుండాఉండాలనేదాని ఆరాటం. నగలు కొన్నదంటే నాలుగు కాలాల పాటు ఉంటుంది. పట్టుచీరలైనా ఏళ్ళతరబడి కట్టుకోవచ్చు. పౌడర్లూ, స్నోలూ కొంటుం దంటే, ఏడాదికి పన్నెండువందలు వెనక వేసుకునే స్థితిలో నేనుండగా నా పెళ్లాం ఆ మాత్రానికి నోచుకోలేదా ?" అని కాంతం తన అంతరాత్మలో వితర్కించు కుని కామాక్షిమీద కేసు డిస్మిస్ చేశాడు.

కామాక్షి నిర్దోషి అని నిర్ణయించటమే కాదు. అది నిరూపించటానికిగాను,

...మర్నాడో జీతం రాగానే
...రాజాకైన బంగారపుగొలుసు-
...వరం బరువు గలది- నగల
...కొని పట్టుకెళ్ళాడు కాంతం.
...న్ని ముందుగా తన భార్యకు
...ు.

...మాక్షి మొహం ఒక్కసారిగా
...తెరలాగా అయింది. దానిమీద రక
...వెలుగు నీడలు ఒకదానివెంట
...మారాయి. మొదట ఆమెమొహం
...ిరింది.

"ఎంత నాజూగ్గా ఉందండీ! ఎంతా?"

మరుక్షణం కాంతి తగ్గింది.

"ముందు నాకు చెప్పకూడదుటండీ? నేను కూడా వచ్చి ఇంకా మంచిది ఏరుకునే దాన్నిగా ?"

"నేనూ ఉన్నవాటిల్లోనుంచి చూసే తెచ్చాననుకోరాదూ ? నగల అందం నీకే తెలుసునంటావా ?" అన్నాడు కాంతం, అది లలితకోసం తెచ్చానని బయట పెట్టటం ఎట్లాగో తెలీకుండా.

"అందం తెలిస్తేసరా? ఇది, చూడండి. మెడ దూరదు. మాటిమాటికి కొక్కెం తీసి పెడితే విరిగిపోతుందాయె. ఏమిటండీ మీరూ?"

కాంతానికి మెరుపులాటి ఉపాయం తట్టింది.

"పోనీ, నీకు బాగా లేకపోతే మా లలిత పెట్టుకుంటుందిలే," అన్నాడు కాంతం.

వెంటనే కామాక్షి మొహంలో కలిగిన మార్పుకు కాంతంగుండె నీరైపోయింది.

"అయినా నీకు రెండు గొలుసు లుండనే ఉన్నాయిగా?" అన్నాడు కాంతం, అట్లాగైనా కామాక్షి తృప్తిపడుతుందని.

"అదికూడా అనబోతున్నా నాకు ముందు చెబితే అసలు గొలుసుకే ఒప్పకపోదును. మంచి పలకలగాజులు——" కామాక్షి మాట మధ్య ఆగి భర్తకేసి వింతగా చూసింది. మెరుపులాటి ఆలోచన ఆమెకూ వచ్చింది.

"అయ్యొ·నా తెలివి తగలడా! అసలు కొనటమే ముద్దు ముద్దుగా చెల్లెలికని కొన్నారు గ్రామాలు! ఇంకా నా కనుకుని సంబరాలు పడ్డా," అన్నది కామాక్షి.

కుక్కిన పేనల్లే, కన్నంలో పట్టుబడ్డ దొంగల్లే అయిపోయినాడు కాంతం.

## 4

లలిత తన వదినెగారంటే మొదట్లో చాలా ఇష్టం. కామాక్షి జడవేసుకుం టున్నా, పూలు పెట్టుకుంటున్నా, మంచి చీరె కట్టుకుంటున్నా, తనుకూడా దబ్బున పెద్దదై ఆ పనులన్నీ చేయాలని లలిత కుంటేది. లోకంలో కామాక్షికన్న అందమైనది లేదనీ, ఆమెమీద అందరికీ


సర్వోత్కృష్టమైన
"కానన్ దేవన్"
టీ మాత్రమే త్రాగండి

Kanan Devan Tea
KANAN DEVAN TEA
Quality Production

ఏజంటు : కర్నూలు, అనంతపురం, కడప & చిత్తూరుజిల్లాలకు
కె. ఎ. జోషి, అనంతపురం.
టోకు వ్యాపారస్తులకు విశేష సౌలభ్యము
వివరములకు నేడే వ్రాయండి.

తన కున్నంత ఇష్టమూ ఉంటుందనీ లలితకు దృఢమైన నమ్మకం. కాంతం కామాక్షిని ఎంతో ఇష్టంగా చూడటం లలితనమ్మకాన్ని మరింత బలపరిచింది. కామాక్షిని గురించి తన తండ్రి ఏమనుకుంటున్నదీ లలిత ఎరగదు. ఇంతకూ ఆమె అమాయకురాలు. అయిదో ఏడు వెళ్లి ఆరో ఏడు వచ్చిన పసిది.

లలిత తనను ఆరాధిస్తున్నదని కామాక్షి ఎరుగును. అందుచేత ఆమె తన ఆడబిడ్డను వెంట వెంట తిరగనిచ్చేది. లలితచేత అవీ ఇవీ అందిచ్చుకునేది. కాని ఉన్నట్టుండి, "ఏమిటి, లలితా! నన్ను జలగలాగా పట్టుకున్నావూ! నీ ప్రశ్నలన్నిటికీ నేను సమాధానం చెప్పలేను పో," అని విసుక్కునేది. చిదరించుకునేది.

లలితకు కామాక్షి ఒకరోజు జడవేసేది. ఒకరోజు, "చేతులు నూనె చేసుకోలేను. నువ్వే వేసుకో. చంటిదానివా? జడేసుకో లేవూ? నీ యీడుకు నేనే జడేసుకునే దాన్ని" అనేది. ఒక రోజు లలితకోసం పూలుంచేది. ఒకరోజు అన్నీ తానే పెట్టేసుకుని, "నీసంగతి మరిచిపోయాను. ఇప్పుడేం చెయ్యమంటావు? జడలోవి తీసి నీకివ్వమంటావా? ఒకరోజు పూలులేకపోతే నీ మొగుడు చంపెయ్యడులే," అనేది.

వదినె తృణీకరించి మాట్లాడినప్పుడల్లా లలితకు లోకమే పోయినట్టయేది. చచ్చిపో బుద్ధి అయేది. ఒక్కొక్కసారి ఏడిచేది.

"ఏడు! నాకేం భయమా? మీ అన్నయ్యతో చెప్పుకుంటావు! అంతకన్న ఇంకేం చేస్తావు?" అనేది కామాక్షి.

కామాక్షి తనకు లేని నీచపు ఆలోచనలు అంటగట్టినప్పుడు లలిత విచిత్రమైన ఆవేదనకు గురి అయేది. తన వదినెమీద అన్నతో చాడీలు చెప్పాలన్న ఆలోచన లలితకు ఎన్నడూ తట్టనైనా తట్టేదికాదు; కాని కామాక్షి చీటికీ మాటికీ ఆమాట అనేది. "నువ్వు నన్ను చూసి ఏడుచుకుంటున్నావు! కుళ్లుతున్నావు? కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నావు!" అని కామాక్షి అన్నప్పుడల్లా లలిత నివ్వెరపోయేది. కామాక్షిని చూసి గర్వపడటం తప్ప లలిత ఇంకేమీ ఎరగదు.

వదినెగారు తనను నాకరల్లే ఉపయోగించుకున్నా, కుక్కల్లే చూసినా లలిత హృదయం తిరుగుబాటు చెయ్యలేదు. కామాక్షి తన కెంతో దగ్గరమనిషి అనుకుంటున్న లలిత ఆమెనుగురించి, తనకు తానై విరోధభావం ఎట్లా తెచ్చిపెట్టుకో గలదు? కొట్టినా, తిట్టినా సొంత తల్లిపై ద్వేషం తెచ్చిపెట్టుకోవటం కష్టమో, కామాక్షిపై ద్వేషం కోవటమూ లలితకు అంతే కష్ట ఈ వూరికి ఆవూ రెంత దూరమో కీవూ రంతే దూరమన్నది మానవప లకు వర్తించదు గనక! కామాక్షి పెంపుడు కుక్క కన్న హీనంగా గలిగింది.

ఒకనాడు చలపతి పొలంవ్యవ: గురించి తమ స్వగ్రామం వెళ్ళాడు. ఆ సాయంకాలం పాసింజర్లో రావలిసి రాలేదు. ఆరోజల్లా, ఇంట్లో మగవాళ్లులే ఆసరా చూసుకుని, కామాక్షి లలితమనస్సును ఎన్నివిధాలనో చెండుకు తిని ఎంత నీచంగా మాడాలో అంత నీచంగా చూసింది. అది లలితకు దుర్దినం. రోజల్లా లలిత కుళ్ళి, కుళ్లి ఏడుస్తూనే ఉంది. తల్లిచేత దెబ్బలు తిన్న పిల్ల తల్లి దగ్గిరికే అనునయానికి వెళ్ళినట్టు తన ఏడుపు కామాక్షికి చూపించి ఆమె హృదయాన్ని మార్చాలని లలిత వదినెగారి కూడా కూడా తిరగసాగింది.

"ఛీ! ఏడుపుగొట్టు మొహమా! నీ మొహం నాకు చూపించకు! ఏడుపు మానేస్తేగాని నాకు కనిపించకు," అని కామాక్షి కసిరికొట్టింది.

ఆరు నెల్ల క్రితం లలిత పోయిన తల్లికోసం ఇంతకన్న ఎక్కువే ఏడిచిందేమోగాని, ఆ ఏడుపువల్ల హృదయం తేలికపడితే, ఈ ఏడుపు హృదయాన్ని అంతకంతకూ బరువెక్కిస్తున్నది. చచ్చిపోయి తల్లి దూరం కావటం వేరు, బతికుండే వదినెగారు దూరం కావటం వేరు...ఇక కామాక్షి ఎన్నటికీ తనతో మంచిగా మాట్లాడదు. తన గతేం కావాలి? ఇక కామాక్షిచేత తిట్లు తినటం తన కిష్టంలేదు. తాను ఆమెనేమీ అడగదు. ఆమె కూడా కూడా తిరగదు. కాని ఈ విరోధం నిర్వహించటం తనవల్ల అవుతుందా?

ఆ రాత్రి భోజనాలయినతరవాత కాంతం వెళ్ళి గదిలో పడుకున్నాడు. మిగిలిన పనులన్నీ చేసుకుని కామాక్షి కూడా గదిలోకి వెళ్ళి తలుపు వేసుకున్నది.

ఆపాటికి మామూలుగా లలిత నిద్రపోయేదే. కాని ఆరోజు మనస్సంతా క్షోభపడి ఉండటంలో ఆ పిల్లకు నిద్రపట్టలేదు.

హాలులో దీపం కూడా లేదు. చీకట్లో లలితకు అమితంగా భయంవేసింది. చీకటి తనను మింగేస్తున్నదనిపించింది. తన పక్కలో రోజూ పడుకునే తండ్రి ఇక రాడనిపించింది.

డు
యి
లితకు
కూడా

లిత హీన
ముసార్లు పిలి
ఖం ఆపుకో
రొదినా!" అని
టికి భయం గట్లు

ప్పుడయింది. గది
రులో నల్లగా నిల
చే,లలితా?" అన్నాడు.
ల చలికి వణుకుతున్నట్టు వణుకుతూ "భయంగా ఉంది." అన్నది, ఏడుపు ఆపుకుంటూ.

"ఏం? దీపం లేదూ?..దీపం పెట్టలేదులే హాల్లో?" అన్నాడు కాంతం గదిలోపలి పెళ్లాంతో.

"మరిచిపోయినా గామాలు," అన్నది కామాక్షి, అది ఎవరితప్పో అయినట్టు.

"చీకట్లో పసిముండ భయపడదూ?... అన్నాడు కాంతం.

"నన్ను కాల్చుకుతినటానికి భయపడుతూ కూర్చోకపోతే, నిద్రపోరాదూ?" అన్నది కామాక్షి.

"పోలేదుకనక వెళ్ళి దీపం వెలిగించి పెట్టు."

"కాళ్లు తుడుచుకున్నాను. వంటింట్లో నిప్పెట్టె ఉంది. వంటిల్లు కడిగాను, తడిగా ఉంటుంది. ఓపికఉంటే మీరే వెలిగించండి. లేకపోతే గుట్టుచప్పుడు కాకుండా వచ్చి పడుకోండి." అన్నది కామాక్షి.

కాంతం దీపం వెలిగించి గదిలోకి వెళ్ళాడు. తన బల్లదగ్గిర చాలాసేపు ఏదో సర్దుతున్నవాడల్లే నటించాడు కాంతం - గదితలుపు వెయ్యటం ఇష్టం లేక.

"ఏం సర్దుడు? తలుపు గడియపెట్టి వచ్చి పడుకోండి. చెల్లెలికి సేవ చేశారుగా!"

మారుమాటాడకుండా కాంతం గదితలుపు నిశ్శబ్దంగా మూసి,అంతకన్నా నిశ్శబ్దంగా గడియపెట్టి వెళ్ళి మంచంమీద వెల్లికిలా పడుకుని గోడకేసి చూస్తూ ఆత్మపరీక్ష చేసుకోసాగాడు. పాపం, కాంతం చాలా పరీక్షలు పాసయినాడు. గాని ఈ

(88-వ పేజీ చూడండి)

గడియారం పదకొండు గంటలూ కొట్టింది.

తొందరగా డ్రెస్సు చేసుకొంటూ నన్ను పిల్చి రహస్యంగా, 'చూడండి, వీడి పని యిది. ఎంత అవమర్యాద! నలుగుర్లో. మీరన్నా నాలుగు చివాట్లు తగిలించి-చెప్పిచూడండి-' అని మరీరహస్యంగా చెవిలో రెండుముక్కలు చెప్పి వెళ్ళిపోయాడు- కామయ్యగారు. ఆయనకు హామీ యిచ్చి సాగనంపి, శేఖరం వైపు తిరిగాను.

'ఏమిటోయ్ యిది?'

'ఏమ్బా, ఏముందండి?'

'ఇదుగో, వున్న రహస్యం అంతా మీ నాన్న బయలు పెట్టాడు. నాకు, నువ్వు చెప్పే రెండు ముక్కలూ చెప్పెయ్యి. నే నీ విషయం పరిష్కారం చేసేస్తాను.' అన్నాను.

మాట్లాడకుండా ఒక కాగితం మాత్రం నా కందించాడు——ఏదో ఫిలింకంపెనీ డైరెక్టరునుంచి శేఖరానికి వుత్తరం!

నేను వుత్తరం చదివి తల పైకెత్తాక శేఖరం మొదలెట్టాడు.

'వచ్చిన ఛాన్సు పోగొట్టుకొమ్మంటారా?'

శేఖరాన్ని స్టూడియోవాళ్ళు ఇంటర్వ్యూకు పిల్చారు. అతని నటనాచాతుర్యం నాకు తెలుసు. అసలా స్టూడియోకు అప్లికేషన్ పెట్టమన్నదీ నేనే.

ఇంతవరకూ వచ్చి, జారవిడవటం- నాకూ యిష్టంగాని పని.

ఏదన్నా అంతర్జాతీయసన్నా దొరుకుతుందేమో, రంజింపచేద్దాం అని ఆలోచిస్తున్నాను,

'చెప్పకుండా, రహస్యంగా వెళ్ళితేఏం' అన్నాడు,

అబ్బ, ఆందోళనకు కారణం అవుతుంది. పైగా పెద్దమనిషితరహాగాదు.

ఆలోచనలు పూర్తిఅయింతర్వాత నేనతని చెవిలో రెండు ముక్కలు వూది, మాయింటికి వెళ్ళిపోయాను.

నే గుమ్మం ఎక్కుతూండగా శేఖరం తమ్ముడు 'మర్చిపోయారండీ' అంటూ నా స్టెతస్కోప్ తెచ్చియిచ్చాడు.

తరువాత వుత్సాహంగా శేఖరం రెండు సినిమాపాటలు పాడటం, మా మేడమీదికి వినిపించింది.

* * *

రెండురోజులయింతర్వాత,——

మేం వేసిన ప్లాను పనిచేసింది, బాగా. రెండు రోజుల తరువాత 'నీ చెల్లెలికి సంబంధం చూడమని' కొంత డబ్బు యిచ్చి, శేఖరాన్ని పంపించాడు కామయ్యగారు. పదిరోజుల తర్వాత, మద్రాసు నుంచి వుత్తరం వచ్చింది-

తనను సినిమావాళ్లు పిల్చుకువెళ్ళి పది వేలరూపాయలకు బుక్ చేసుకున్నారనీ, అన్నాళ్లు పట్నంలోనే వుండవలసి వస్తుందనీ- రాశాడు శేఖరం.

ఆనాడే అతను పంపించిన మూడు వేల రూపాయలూ కామయ్యగారి చేతిలో పడినై.

కొడుకుదగ్గర్నించి డబ్బు బాగా వచ్చేటప్పటికి, ఆయన శేఖరాన్ని విమర్శించటం మానివేశాడు.

ఆర్నెల్ల తర్వాత- కొడుకు, బావగార్ని వెంటబెట్టుకు వచ్చేటప్పటికి-మరీ సంతోషపడ్డాడు.

ఇప్పుడు కొడుకు రాబడి చూచి-

'వంశమర్యాద నిలిపావురా', అంటాడు కామయ్యగారు. 'వంశమర్యాద కర్థం మారుతూవుంటుంద'ని శేఖరం నాకు ధన్యవాదా లర్పించాడు.

---

# రెండో పెళ్లి

(18-వ పేజీ తరువాయి)

పరీక్ష ఎంత కాలానికీ పాసుకాలేకుండా ఉన్నాడు...

చలపతిగారు మెయిల్లో వచ్చాడు. అంతకుముందే కొత్త కునుకు పట్టిన లలిత బయటి తలుపుచప్పుడుకు లేచి కూర్చున్నది.

"అన్నయ్యా, అన్నయ్యా!......నాన్నొచ్చాడు."

కాంతం నిద్రమత్తులో ధోవతి సరిచేసుకుంటూ లేచివచ్చి మధ్యవాకిలి తెరిచి బయటికి వెళ్ళాడు.

"ఇంకా నిద్రపోలేదుటే, అమ్మా?" అంటూ చలపతి, పక్కమధ్య కూర్చుని ఉన్న తన కూతుర్ని చూసి ఆశ్చర్యపడ్డాడు. ఆయన కాళ్లూచేతులూ కడుక్కుని, బట్టలు మార్చుకుని వచ్చి కూతురిపక్కన నడుము వాల్చేసరికి దిండు చల్లగా, తడిగా తగిలింది.

"ఏడిచావా, తల్లీ?" అన్నాడు చలపతి కూతురితో.

"భయం వేసింది, చీకట్లో ఒక్కదాన్ని పడుకుంటే! అన్నయ్యొచ్చి దీపం వెలిగించాడు." అన్నది లలిత.

"గదిలోఅన్నయ్యా వదినా ఉన్నారుగా భయం దేనికి?"

"వాళ్లు తలుపు గడియ వేసుకున్నారు."

* * *

మర్నాడు చలపతి తన అన్నగారిదగ్గిరికి వెళ్లాడు.

"ఏంరా? నేను మళ్లీ పెళ్లిచేసుకోవటానికి నిశ్చయించా. పిల్లకు దిక్కూ, మొక్కూ లేకుండా ఉంది," అన్నాడు చలపతి.

---

# గ్రంథ సమీక్ష

## సోవియట్ భూమి (తెలుగు)

న్యూఢిల్లీనుంచి టాస్ వార్తాసంస్థవారు నూతనంగా తెలుగులో ప్రచురిస్తున్న "సోవియట్ భూమి" తొలిసంచిక మా కార్యాలయం చేరింది. అట్టమీద అందమైన వర్ణచిత్రాలున్నవి. సోవియట్ దేశాన్ని గురించి తెలుసుకోదగిన విషయాలకు చెందిన వ్యాసాలూ. వాటికి సంబంధించిన ఛాయాచిత్రాలూ అనేకం ఉన్నవి. ఇట్టి ప్రచురణలు సోవియటీయులకూ, ఇతరదేశ ప్రజలకూ సన్నిహిత సంబంధాలు కలిగించి, ఒకరిని గురించి మరొకరికి తెలియడానికి తోడ్పడగలవు. సంచిక వెల 2 అణాలు

## సంధ్య

అతినవ్య సాహిత్య పక్షపత్రిక. సంపాదకులు: శ్రీ అని శెట్టి, శ్రీ గంగినేని. ప్రకాశకులు: సర్వోదయ ప్రెస్, నరసరావుపేట. సంవత్సరచందా: రు 9 లు; విడిప్రతి 6 అణాలు. నవీనభావాలతో, అభ్యుదయ ధోరణిలో నడువబడే ఈ పక్షపత్రిక అనేక కొత్త శీర్షికలతో కూడి ఉన్నది. శాంతి ఉద్యమం దీని ప్రత్యేకలక్షణం. ఈ పత్రిక ప్రజలలో నవచైతన్యాన్ని కలిగించటానికి పాటుపడగలదని ఆశిస్తున్నాము.

## పాట్టిబావ

పిల్లలకథల మాసపత్రిక. సంపాదకుడు: శ్రీ కె. బాలగంగారావు. ప్రకాశకులు: బొమ్మరిల్లు పబ్లికేషన్స్, "లిటిల్ హౌస్," కాకినాడ.

సంవత్సరచందా: రు 2-4,0 లు. విడికాపి 3 అణాలు.

విజ్ఞానవిషయాలు. కథలు, పజిల్సు, నవ్వులు. మొదలైన అనేక శీర్షికలు గల పైపత్రిక తొలిసంచిక మా కార్యాలయం చేరింది. చిన్నపిల్లలు ఆనందించగల పత్రిక.